# జిల్లాలో సమస్యలు పరిష్కరించాలి





ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ ప్రకాశం జిల్లా కమిటీ

ఒంగోలు, (శుభోదయం న్యూస్):

ఈరోజు ప్రకాశం జిల్లా డిఆర్సి సమావేశంలో ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ ప్రకాశం జిల్లా కమిటీ మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు వివిధ ప్రజాసంఘాల నాయకులతో కలిసి ప్రకాశం జిల్లాలో కలిగివున్న అనేక సమస్యలను ప్రకాశం జిల్లా కలెక్టర్ ని డిఆర్సి సమావేశానికి వచ్చిన ఇన్చార్జి మంత్రివర్యులకి ఆనం రామనారాయణ రెడ్డికి జిల్లా మంత్రులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయులు స్వామికి స్థానిక ప్రజాప్రతినిధులకి అధికారులకి జిల్లాలో ఉన్న అనేక సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, జిల్లా కలెక్టర్ డి ఆర్ సి సమావేశానికి వచ్చిన ప్రజాప్రతినిధు లు అందరు కూడా సమస్యలపై సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరణికోట లక్ష్మీనారాయణ, ఆలిండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి వెంకటస్వామి, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావల సుధాకర్, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, డప్పు కళాకారులను రాష్ట్ర అధ్యక్షులు జాన్రాజ్పల్లి ఆంజనేయులు, ఏఐబిఎస్పి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ అజీజ్ ఏఐబిఎస్పి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి కైలా వెంకట్రావు, బీసీ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ గుంటూరు మస్తానావు తదితరులు పాల్గొన్నారని షేక్ అజీజ్ ప్రకాశం జిల్లా ఆల్ ఇండియా సమాజ్ పార్టీ అధ్యక్షుడు ఒక ప్రకటనలో తెలిపారు.

## నూజివీడు సబ్ డివిజన్ పరిధిలో నేరాలకు పాల్పడిన దొంగల ముఠా అరెస్ట్

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా నూజివీడు, దెందులూరు పోలీస్ స్టేషన్లో పరిధిలో 21 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోగా పెదవేగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏడు లక్షల 10 వేలు విలువ కలిగిన బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు శుక్రవారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించిన ఎస్పీ కే. ప్రతాప్ శివ కిషోర్

## మొబైల్ దుకాణదారులతో ఏలూరు డి.ఎస్.పి ప్రత్యేక సమావేశం

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా చోరీ చేసిన మొబైల్స్ అమ్మకానికి వచ్చిన వారి వివరాలను వెంటనే పోలీసులకు తెలియ జేయాలని ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ సూచించారు ఏలూరు నగరంలోని మొబైల్ అమ్మకపు దుకాణదారులతో శుక్రవారం మధ్యాహ్నం ఏలూరు డిఎస్పి, తన కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మొబైల్ అమ్మడానికి వచ్చే వారి వద్ద నుండి ఆధార్ కార్డు మిగిలిన వివరాలు కచ్చితంగా తీసుకొని మాత్రమే కొనలని దుకాణదారులకు ఆయన సూచించారు.

## జాతీయ భావం ఉట్టిపడేలా వందేమాతర గీతాలాపన

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా చింతలపూడిలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో వందేమాతరం గేయ రచన జరిగి 150 సంవత్సరాల వేడుకను ఘనంగా నిర్వహించారు స్థానిక బాలిక ఉన్నత పాఠశాల విద్యార్థులను పాఠశాల హెచ్ఎం నేతృత్వంలో 200 మీటర్ల పొడవైన జెండాతో 500 మంది విద్యార్థినులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో జాతీయ ఉట్టిపడేలా వందేమాతరం గీతాలాపన చేసి వందేమాతర గీత రచయిత బకించంద్ర చటర్జీ అమర్ రహే అంటూ నినదించారు.

## మితిమీరిన ట్రాఫిక్ సమస్యలు తల్లడిల్లి పోతున్న వాహనదారులు

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):



పట్టణంలో మితిమీరిన ట్రాఫిక్ జామ్ తో ద్విచక్ర నాలుగు చక్రాల వాహనదారుల బాధలు ఇంత అంతా కావు. పట్టణం పెరిగిపోతున్నది ట్రాఫిక్ సమస్యలు మితిమీరిపోతున్నాయి వాహనదారులు వేల సంఖ్యలో ఉన్నారు ఒకవైపు ద్విచక్ర వాహనాలు ఆటోలు కార్లు బస్సులు పట్టణంలో ఎక్కువైపోయాయి ఒక్క సారి ట్రాఫిక్ జామ్ అయితే గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది కనీసం ట్రాఫిక్ లో ఒక్క కానిస్టేబుల్ కూడా లేకపోవడం ప్రజలకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది ట్రాఫిక్ జామ్ లో ఇరుక్కుంటే ఎంతో మంది ఆందోళన గురై దిక్కుతోచని పరిస్థితుల్లో వాహనదారులు భయాందోళన గురవుతున్నారు ట్రాఫిక్ నియంత్రించేందుకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కూడా పట్టణంలో లేకపోవడం విచారకరం ఈ మధ్యనే స్టేషన్ రోడ్ లో అతిపెద్ద బట్టల షాపులు ఏర్పడ్డాయి సాయంత్రం వేళల్లో రైల్వే స్టేషన్ వెళ్లాలంటే పరిస్థితి చెప్పలేం కసాపురం రోడ్డులో అయితే పరిస్థితి మరీ భయంకరంగా ఉంది రైల్వే బ్రిడ్జిలో లారీలో బస్సు ఇరుక్కుపోయింది అంటే రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అవుతున్నది ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని వాహనదారులు విన్నవిస్తున్నారు

## ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసినది

సిద్ధవటం మండలం, విలేకరి జాగిర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్):




పులివెందులలోని నందు ప్రకృతి వ్యవసాయ విభాగంలో ట్రై ని ఐ సి ఆర్ పి. లకు 5 రోజులు ట్రైనింగ్ లో ఏఓ శివారెడ్డి మాట్లాడుతూ ట్రైని ఐ సి ఆర్ పి లు 5 రోజులు శిక్షణ పొందిన మీరు మీ గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అన్ని కూడా బాగా చేపివ్వాలని అన్నారు అదేవిదంగా ట్రై నింగ్ పొందిన వారికీ వారి చేతులు మీదుగా ల కు సటి వికెట్స్ అందజేయడం జరిగింది జిల్లా ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ యస్ వి. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రేడ్ మాడల్, కాషాయలు, ద్రావణలు పై న, ఖరీప్ యాక్షన్ ప్లాన్ పైన, మహిళా సంఘా లతో కలిసి ప్రకృతి వ్యవసాయం ఎలా ముందు కు తీసుకోని పోవాలి అని వ్యవసాయ శాఖ మరియు హార్టికల్చర్, ఆరోగ్యం శాఖ, విద్యశాఖ, వారితో కలుపు కొని ఏవిదంగా ముందుకు పోవాలి ప్రకృతి వ్యవసాయం లో పండించిన పంటలకు మార్కెటింగ్ సదుపాయాలు సర్టిఫికేషన్ అందెలా సహకారం చేయడం స్కూల్ అంగన్వాడి కేంద్రాల మధ్యాహ్నం భోజనానికి ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలు సంబంధించి స్మార్ట్ మోడల్ ఎలా వేసి వారికి ఇవ్వాలనే దాని పైన ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ మోడల్ కిచెన్ గార్డెన్స్ ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు ను ఊర్వి డేటా ఎంట్రీ పైన అవగాహన కల్గిచడం జరిగింది డేటా ఎంట్రీ పైన చేసిన వాటిని రిజిస్టర్ పుస్తకం నమోదు ఎలా చేయాలి అనేదానిపైన అవగాహన కల్గిచడం జరిగింది ల కు 6 నెలలు వారి సొంత పొలంలో ఎ కార్యక్రమలు చేయాలి అనేదానిపైన శిక్షణ ఇవ్వడం జరిగింది రైతులు ప్రకృతి వ్యవసాయం చేయాలంటే కావలసిన వనరులు కోసం బయో ఇన్పుట్ రిసోర్స్ సెంటర్ ల పై అవగాహన ఇవ్వడం జరిగింది శిక్షణ పొందినవారికి శిక్షణ సటివికెట్స్ అందజేయడం జరిగింది.స్టేట్ నుండి విజయ్ కుమార్ గారితో జూమ్ ద్వారా వారి సక్సెస్ స్టోరీస్ తెలియజేయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో స్టేట్ టీం సురేష్, ఉషారాణి, మనోజ్, ఆడిసనల్ డి పి యమ్ వసంత కుమారి, గురురాజ్, ఆంజనేయులు,జిల్లా సిబ్బంది, ట్రైనర్ స్ పాల్గొన్నారు

## బద్వేల్ పట్టణంలో అబ్బరాతి వీధి అక్రమ రేషన్ షాప్ సీజ్ చేసిన అధికారులు





బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):

కడప జిల్లా బద్వేల్ పట్టణంలోని అబ్బరాతి వీధిలో సీజ్ చేసిన అక్రమ రేషన్ బియ్యాన్ని తరలించే ప్రయత్నం జరిగింది.చుట్టుపక్కల వారు సమాచారం ఇవ్వడంతో రెవెన్యూ అధికారులతో పాటు సీఐ లింగప్ప ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. బియ్యాన్ని తరలిస్తున్న విషయాన్ని గమనించిన పోలీసు రెవెన్యూ అధికారులు పరిశీలించారు. కొంతమంది వ్యక్తులు అక్రమంగా వేరే ప్రాంతానికి తరలించేందుకు ప్రయత్నంపై రెవెన్యూ అధికారులు కట్టడి చేసినట్లు సమాచారం. అక్రమ బియ్యం అక్కడే ఉన్నాయా లేక రాత్రి రాత్రికే తరలించారా అనే విషయం పై అధికారులు బట్టబయలు చేయాలి.

## బోగోలులో వందేమాతరం 150వ స్మారకోత్సవం

బిట్రగుంట(శుభోదయం న్యూస్):




బోగోలు మండలంలోని బిట్రగుంట పోలీస్ స్టేషన్ లో శుక్రవారం వందేమాతరం 150వ స్మారకోత్సవం సర్కిల్ ఇన్స్పెక్టర్ పాపారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1875 నవంబర్ 7న గేయ రచయిత బకించంద్ చటర్జీ భారతదేశానికి అందించిన వందేమాతరం భారతీయుల గుండెల్లో స్ఫూర్తి నింపిందన్నారు. గేయం ఆలపించినంత సేపు శరీరంలోని అణువణువు దేశభక్తితో ఉప్పొంగుతుందని నాటి స్వాతంత్ర ఉద్యమ ఘట్టాలను మననం చేసుకుంటూ కేంద్ర ప్రభుత్వం పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బిట్రగుంట పోలీసు స్టేషన్లో పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించడం జరిగిందన్నారు పై కార్యక్రమంలో బిట్రగుంట ఎస్సై నక్క ప్రభాకర్ తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు,సొసైటీచేర్మేన్ చిలకపాటివెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

కర్నూలు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):

సి బెళగల్ ప్రతి రెండవ శనివారం సాధారణమరమ్మతుల్లో భాగంగా 33 కె.వీ బురందొడ్డి 33 కె.వీ లద్దగిరి మరియు 33 కె.వీ బెళగల్ ఫీడర్లకు లైను మరమ్మతు లలో భాగంగా శనివారం (08-11-2025)ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది.అదే సమయంలో గూడూరు,కోడుమూరు మరియు సి.బెళగల్ మండలాల్లో ఉన్న అన్ని 33/11 కె.వి సబ్ స్టేషన్లలలో మైంటెనెన్సు ఉంటుంది, కావున విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుంది. పై విషయాన్ని గమనించి రైతులు ,వ్యాపారస్తులు, పారిశ్రామికవేత్తలు, ప్రజలు సహకరించవలసిందిగా కోరుచున్నాము మరియు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కోరుచున్నాము.రెండవ శనివారం అన్ని అగ్రికల్చర్ ఫీడర్లకు ఉదయం 5 గంటల నుండి 3-ఫేస్ సప్లై ఇవ్వబడునని జేసన్.జి డిప్యూటీ. ఈ ఈ /ఆపరేషన్.గూడూరు సబ్ డివిజన్. తెలియజేశారు.

## పోలకల్లో క్యాన్సర్పై అవగాహన సదస్సు

కర్నూలు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):




సి.బెళగల్ మండలం పోలకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి డాక్టర్ అనిష్ నాయక్ అధ్యర్యంలో జాతీయ క్యాన్సర్ అవగాహన దినం నిర్వహించారు. స్థానిక బస్టాడ్ ఆవరణలో ప్రజలకు అవగాహన, జాగ్రత్తలు వివరించారు. గర్భాశయ, రొమ్ము, నోరు కాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి తెలిపారు. ముందస్తు పరీక్షలు చేయించుకొని క్యాన్సర్ను నివారించవచ్చున్నారు. పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలన్నారు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలకల్ ప్రాథమిక హాస్పిటల్స్ వైద్య సిబ్బంది మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## గిన్నె వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న మండల ఉపాధ్యక్షులు అంచూరి వెంకటరెడ్డి.

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



పామూరు పట్టణ అంకాలమ్మ వీధి చెందిన గిన్నె మురళి కుమార్తె వెంకట నందని వివాహ వేడుకల్లో పాల్గొని పెళ్లి కుమార్తెను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన పామూరు మండలం ఉపాధ్యక్షులు అంచూరి వెంకటరెడ్డి ఈ కార్యక్రమంలో పట్టణ ఉపఅధ్యక్షులు ఇరి కోటిరెడ్డి, అయ్యప్ప స్వామి గుడి చైర్మన్ గుత్తి వెంకటరాజా,పట్టణ అధ్యక్షులు అమీర్జాన్, షేక్ చిన్న హజరత్, మాలపాటి వెంకటేశ్వర్ రెడ్డి, ఓగూరి నరసింహారావు, మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు త్రిచక్ర ఎలక్ట్రికల్ వాహనాలు అందజేత

నూజివీడు, (శుభోదయం న్యూస్):




ఏలూరు జిల్లా నూజివీడు గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ కొలుసు పార్థసారథి ఆఫీసులో వికలాంగుల కు త్రి చక్ర ఎలక్ట్రికల్ సైకిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బలివే సర్పంచ్ రామస్వామి మరియు టిడిపి మండల ప్రెసిడెంట్ గద్దె రఘుబాబు టిడిపి కార్యకర్త వెంకటాపురం కొసరాజు సత్యనారాయణ మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుటుంబ సాధికారక సభ్యుల సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు మరియు షేక్ హాజీ గౌస్

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అదేశాలమేరకు స్థానిక యస్.కె బాలేరాంతు సాహెబ్ ఇంటి వద్ద 267,268 బూత్ పరిధిలో,267 బూత్ ఇంఛార్జీ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి యస్.కె హాజీ గౌస్,268 బూత్ ఇంఛార్జీ సలాం ఖాజా మోదీన్ ఆధ్వర్యంలో కుటుంబ సాధికారిక సభ్యుల సమావేశం జరిగింది ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహరావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు యస్.డి అమీర్ బాబు,పట్టణ టిడిపి ఉపాధ్యక్షుడు ఇర్రి కోటిరెడ్డి, క్లస్టర్ ఇంఛార్జీ గుంటుపల్లి శ్రీనివాసులు, మండల టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు రసూల్, పట్టణ టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు మోబిన మవులాలి, పట్టణ ఐ.టీ.డీ.పీ అధ్యక్షుడు పత్తు మస్తాన్, టిడిపి నాయకులు కె. యస్.యస్ మెంబెర్ గల్లా చెన్నయ్య, కోడిగుంపాల నాయబ్ రసూల్,విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీనివాసరాజు,అదంసా సత్తార్,అదంసా రఫి, ఖజావలి,తెనాలి మస్థాన్ మహిళ నాయకులు యస్.కె షాకిర, యస్. కె షమ్మీ, కదిరి రంగారావు, కాంత కోటయ్య మరియు కె.యస్.యస్ మెంబర్స్ తదితరులు హాజరయ్యారు

## భక్త కనకదాసు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**కురబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ్మోహన్ పిలుపు**

నల్లచెరువు, మండలం రిపోర్టర్ – మాలిక్ బాషా(శుభోదయం న్యూస్):



శ్రీ భక్త కనకదాసు 538వ జయంతి ఉత్సవాల సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణంలోని హిందూపూర్ బైపాస్ రోడ్డులో ప్రతిష్ఠించిన 9 అడుగుల కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కురబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ్మోహన్ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు హాజరు కానున్నట్లు శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు.ఆయన మాట్లాడుతూ భక్త కనకదాసు ఆధ్యాత్మిక ఆలోచనలను అందరికీ చేరవేయడం సమాజానికి ప్రేరణమని తెలిపారు.భక్త కనకదాస్ సామాజిక చైతన్యం,సమానత్వ స్ఫూర్తి ప్రతీకలని,ఆయన ఆవిష్కరణ కార్యక్రమం జిల్లాలో సాంస్కృతిక భావ వైభవాన్ని ప్రతిబింబిస్తుందని రామ్మోహన్ అభిప్రాయపడ్డారు. కావున కురుబ సంఘం నాయకులు కార్యకర్తలు,కూటమి కుటుంబ సభ్యులందరూ సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కారంపూడి మండలం కమ్మ సంఘం అధ్యక్షుడిగా చప్పిడి రాము ఏకగ్రీవ ఎన్నిక

కారంపూడి, జర్నలిస్ట్ ఆర్కే(శుభోదయం న్యూస్):



కారంపూడి మండలం కమ్మ సంఘం అధ్యక్షుడిగా చప్పిడి రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.స్థానిక ఆర్ అండ్ బి బంగ్లాలో కమ్మ కుల సంఘ పెద్దల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షుడి నియామకంపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు.అధ్యక్ష పదవికి చప్పిడి రాము పేరును టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య ప్రతిపాదించగా, బోల్నీడి శ్రీనివాసరావు, లాయర్ కొంగర హరి సత్యనారాయణ, మద్దిరాల ఉమామహేశ్వరరావు, గుండాల వెంకటేశ్వర్లు, నాయుడు లక్ష్మీనారాయణ, చిరుమామిళ్ల శ్రీనివాసరావు తదితరులు మద్దతు తెలపడంతో రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా గుట్లపల్లి వెంకటప్పయ్య, కార్యదర్శిగా ఉన్నం మల్లయ్య, కోశాధికారిగా కొండపల్లి అప్పారావు, కార్య నిర్వాహణాధికారిగా గర్నేడి రోశయ్యలను ఎంపిక చేశారు. కమిటీ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చప్పిడి రాము మాట్లాడుతూ “మండలంలోని కమ్మ సేవా సమితి తరపున పేద విద్యార్థులకు అండగా ఉంటాం. కమ్మజనుల అభ్యున్నతికి, యువత అభివృద్ధికి కృషి చేస్తాం,” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉన్నం లక్ష్మీనారాయణ, మునుగోటి సత్యం, దొడ్డ వెంకటనారాయణ, కోదాటి ప్రభాకర్, కందిమళ్ల లక్ష్మయ్య, పెమ్మసాని ఏడుకొండలు, సాంబశివరావు, యరపతినేని రామయ్య, నర్రా శీను, వసంత రామారావు, మాదల సత్యనారాయణ, పంగులూరి లక్ష్మయ్య, ఉన్నం ముక్కంటి మరియు కుల సంఘ పెద్దలు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

# చీఫ్ జస్టిస్‌పై దాడి దళిత సేన సుమోటో కేసు డిమాండ్

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):




ఏలూరు దళిత సేన ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీ బిఆర్ గవాయి పై దాడికి పాల్పడిన వారిపై సుమోటోగా కేసు నమోదు చేయాల నీ డిమాండ్ చేస్తూ ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద దళిత సేన ధర్నా నిర్వహించింది ఈ సందర్భంగా దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపురవి ప్రకాష్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయి పై దాడి రాజ్యాంగంపై జరిగిన దాడిగా పరిగణిస్తున్నామని ఈ దాడి జరిగి ఇన్ని రోజులు అవుతున్న సుమోటోగా కేసు సుప్రీంకోర్టు గాని, జాతీయ మానవ హక్కుల కమిషన్ గాని, ఎందుకు నమోదు చేయలేదని రవి ప్రకాష్ ప్రశ్నించారు ఇప్పటికైనా బిఆర్ గవాయిపై దాడికి పాల్పడిన వానిపై వెంటనే సుమోటో కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు అనంతరం వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో ఇచ్చినారు ఈ ధర్నా కార్యక్రమంలో దళిత సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకర్లమూడి వెంకటరావు పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు చీలి మోహనరావు ఏలూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు బేతాళ జయసుధ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు దిరుసు పాము కృష్ణమూర్తి, పశ్చిమగోదావరి జిల్లా మహిళా అధ్యక్షురాలు డి. పుష్ప కృష్ణాజిల్లా దళిత సేన అధ్యక్షులు భూసే అనిల్ కుమార్ , ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు పెదపాటి ఏసురత్నం,ఏలూరు జిల్లా మహిళా కార్యదర్శి ముత్యాల ఝాన్సీ లక్ష్మి , ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పింగుల ఈథియా తాడేపల్లిగూడెం నియోజకవర్గం అధ్యక్షులు దూలపల్లి సత్తయ్య, తాడేపల్లిగూడెం మండల అధ్యక్షులు ఉండ్రాజువరపు కృష్ణ తాడేపల్లిగూడెం ఉపాధ్యక్షులు కిలాడి రవి, పెదవేగి మండలం మహిళా అధ్యక్షురాలు రేమల్లె స్వర్ణకమల, ద్వారకాతిరుమల మండల అధ్యక్షులు కంకిపాటి వీర్రాజు, అమ్మపాలెం గ్రామ అధ్యక్షురాలు మెరుగు జ్యోతి, ఏలూరు నగర మహిళా కార్యదర్శి బంకపల్లి దేవి, ఎర్రంపల్లి గ్రామ అధ్యక్షులు పింగుల నాగేశ్వరరావు, పెదతాడేపల్లి గ్రామ అధ్యక్షురాలు యలమర్తి రమణ పాల్గొన్నారు

## పోరుమామిళ్ల మండలం పులి వీడు గ్రామపంచాయతీలోని పులివెందులలో కోటి సంతకాల కార్యక్రమం





బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):

పోరుమామిళ్ల మండలంలోని కోడి సంతకాల కార్యక్రమంలో ముఖ్య అతి పాల్గొన్న మాజీ పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి స్థానిక సర్పంచ్ రఘునాథరెడ్డి వైస్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి. నేలటూరి జయరాం రెడ్డి. జడ్పిటిసి ముత్యాల ప్రసాద్. మండల ఉపాధ్యక్షులు సి.బాషా.చిన్ను రాజశేఖర్. మస్తాన్. కే రమణారెడ్డి. పోల్ రెడ్డి. బడే సాబ్. డాక్టర్ బాబు. కృష్ణారెడ్డి. వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డి మంజూరు చేసిన 17 మెడికల్ కళాశాలలను ప్రవేట్ పరం చేస్తూ తన అనుచరులకు అప్పనంగా అప్పచెప్పేదానికి సిద్ధమయ్యారు. జగనన్న ప్రభుత్వంలో ఐదు మెడికల్ కళాశాలలు పూర్తయి విద్యార్థులు కూడా చేరడం జరిగింది మరో రెండు మెడికల్ కళాశాలలో పులివెందుల. పాడేరు ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఎలక్షన్ కోడ్ వల్ల ప్రారంభించలేకపోయారు మిగతా మెడికల్ కళాశాలలు వివిధ దశల్లో పూర్తి అవుతున్న సందర్భంగా అవన్నీ కూడా చౌకగా ఇవ్వడానికి సిద్ధపడ్డారు దీనికి దృష్టిలో పెట్టుకొని వైఎస్ జగన్ అన్న కోటి సంతకాల కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరికీ తెలిసే విధంగా చేయడం జరుగుతున్నది అందులో భాగంగా ఈరోజు మన పులి వీడు గ్రామంలో ప్రారంభించడం జరిగింది. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ ఆటకెక్కింది. గత జగనన్న ప్రభుత్వంలో 25 లక్షల వరకు ఆరోగ్యశ్రీ ఇవ్వడం జరుగుతున్నది కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత. ప్రైవేట్ హాస్పిటలకు 4 వేల కోట్ల రూపాయలు బాకీపడ్డం వాళ్ళ ఆరోగ్యశ్రీని నిలుపుదల చేయడం ఇప్పుడు సామాన్య ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారు జగనన్న 17 మెడికల్ కాలేజీలకు 84 79 వేల కోట్లను శాంక్షన్ చేసి ప్రజలకు అందుబాటులో తెచ్చేదానికి సిద్ధమైతే ఇప్పుడు చంద్రబాబు తన అన్యులకు ఇవ్వడం జరుగుతున్నది గత ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీలో10 59. జబ్బులకు మాత్రమే ఉన్నది తర్వాత జగనన్న వచ్చిన తరువాత 3257 రకాల జబ్బులకు ఆరోగ్యశ్రీలో కలపడం జరిగింది కావున ఇప్పుడు కోటి సంతకాల కార్యక్రమం ప్రజా ఉద్యమంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుచున్నది. కోటి సంతకాలు పూర్తి అయిన తర్వాత రాష్ట్ర గవర్నర్ కి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున తమ ప్రజల నిరసన తెలియజేయడం జరుగుతుంది అని నాగార్జున రెడ్డి అన్నారు...

## వందేమాతరం గేయంతో మార్మోగిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల


సిద్ధవటం మండల, విలేకరి హుస్సేన్(శుభోదయం న్యూస్):



మండల పరిధిలోని బెటాలియన్ జిల్లా పరిషత్ ఉన్నత మండల పరిధిలోని బెటాలియన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మార్మోగిన వందేమాతరం పాఠశాలలో మార్మోగిన వందేమాతరం బెటాలియన్. జడ్పీహెచ్ఎస్ వందేమాతరం 150 ఏళ్ల సంబరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 11వ పటాలంలో వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ సమీర్ బాష అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి విశిష్ట అతిథిగా 11వ పటాలం కమాండెంట్ గౌరవనీయులు ఆనంద రెడ్డిగారు మరియు ముఖ్య అతిథి వెంకట్ రెడ్డి గారు హాజరై విద్యార్థులకు దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావం గురించి ప్రేరణత్మకంగా వివరించారు. స్వాతంత్ర ఉద్యమ సమయంలో ఈ గేయం ప్రజలలో దేశభక్తి జ్వాలలు రగిలించి చైతన్యవంతుల్ని చేసిందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు సమీర్ బాష మాట్లాడుతూ వందేమాతరం భారతజాతి ఆత్మను ప్రతిబింబించిన గేయమని దీన్ని బంకిమ్ చంద్ర చటర్జీ గారు రాశారని, దేశమాత కీర్తిని ఎప్పుడు మంత్రం లా మన హృదయాల్లో పదిలం చేసుకోవాలని అన్నారు. అనంతరం పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ కలిసి వందేమాతరం గేయాలపన గర్వంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ పోలీసు అధికారులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రకాశం జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):





నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం సోమల రేగడ గ్రామానికి చెందిన మన్నేపల్లి లావణ్య వివాహ వేడుకల్లో పాల్గొని ఆమెను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పామూరు పట్టణ అంకాలమ్మ వీధికి చెందిన గిన్నె మురళి కుమార్తె నందని వివాహ వేడుకల్లో పాల్గొని ఆమెను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల నరసింహారావు, తాళ్లపల్లి వెంకటయ్య, తాటిపర్తి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

